
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
బుధవారం 10 ఏప్రిల్ 2024



దిగుబడిపై మామిడి రైతు దిగాలు
క్రీడాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు
8లో..

రంజాన్ వేళలు
6:29
ఇఫ్తార్ బుధవారం





పంచాంగ శ్రవణంలో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



అంబారిపేట వేంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణ వేడుకల్లో భక్తులు



పచ్చడి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఘనంగా ఉగాది సంబరాలు

- ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు
- పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి
- ఉగాది పచ్చడి, బూరెల పంపిణీ

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి, బూరెలు పంపిణీ చేశారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండి అన్ని పనుల్లో శుభాలు కలగాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులకు, పట్టణ ప్రజలకు పచ్చడితో పాటు బూరెలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులు నీటితో కళకళలాడాలని, పంటలు బాగా పండాలని, రైతులు క్షేమంగా ఉండాలని కోరారు. పట్టణ ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాంగ శ్రవణాలు చేసి ఉగాది పచ్చడి, భక్ష్యాలను స్వీకరించారు. జగిత్యాల బల్దియా కార్యాలయంలో ఉగాది వేడుకలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు, రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ రెడ్డి సంక్షేమ సంఘ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరై ఉగాది పచ్చడితో పాటు బూరెలను పంపిణీ చేశారు.

జగిత్యాల పట్టణంలోని అష్టలక్ష్మి, సాయిబాబా, వేణుగోపాలస్వామి, అభయాంజనేయ స్వామి, లక్ష్మీగణపతి తదితర అన్ని ఆలయాలతోపాటు పద్మనాయక కల్యాణ మండపంలో ఉగాది వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. టవర్ వద్ద నిత్యజనగణమణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. టీడీపీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక టవర్‌తో పాటు ధరూర్ క్యాంపులో ఉన్న శివాజీ విగ్రహం వద్ద ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ, టీడీపీ నాయకులు వికాస్, రాజు, కాశీనాథం, అరుణ్, నారాయణరెడ్డి, శ్రీధర్, కొండయ్య ఉన్నారు.

కోరుట్ల: ఉగాది సందర్భంగా పట్టణంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించుకన్నారు. పట్టణంలోని వేంకటేశ్వర, మహాదేవ, నగేశ్వర, కోటి నవదుర్గ, అయ్యప్ప జ్ఞాన సరస్వతి ఆలయాల్లో వేద పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అయ్యప్ప ఆలయంలో పాలెపు రాంశర్మ, వేంకటేశ్వర ఆలయంలో పాలెపు జయరాంశర్మ, కోటి నవదుర్గ ఆలయలంలో శ్రీధర్ శర్మ, ప్రదీప్ శర్మ పంచాంగ శ్రవణంను చేశారు. పలు దేవాలయాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఉగాది వేడులను నిర్వహించారు. నందిశ్వర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజ చేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆంజనేయస్వామి మాలధారులు ఉగాది వేడుకలను నిర్వహించారు. సీతారాముల, ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.

కోరుట్ల రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామంలోని ఆలయాలతో పాటు ఇళ్లలో వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. వెంకటాపూర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో దేవాలయాల్లో గ్రామ పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు.

జగిత్యాల రూరల్: జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని ఆయా గ్రామాల్లోని ఆలయాలతోపాటు, జగిత్యాల అర్బన్ మండలంలోని అంబారిపేట వెంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణ వేడుకలను వేదపండితులు, ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈకార్యక్రమంలో అంబారిపేట మాజీ సర్పంచ్ గొడిశెల గంగాధర్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఆలయ నిర్వాహకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

మల్యాల: మండలంలో ప్రజలు ఉగాది వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. మల్యాలలోని మార్కండేయ ఆలయం, నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మల్యాల ఒర్రెగడ్డ శివాజీ విగ్రహం వద్ద ధ్వజారోహణం చేసి పచ్చడి పంపిణీ చేశారు.

పెగడపల్లి: మండలంలోని భక్తులు మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటు మండలంలోని నంచర్ల, ఎల్లాపూర్, నామాపూర్, అయిత్‌పల్లి గ్రామాలలోని సీతారామచంద్రస్వామి ఆలయాలు, బతికెపల్లి, వెంగళాయిపేట గ్రామాలలోని శివాలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు చిన్నా పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, బొమ్మెన స్వామి, జాల తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో షడ్రుచుల మిళితమైన పచ్చడిని పంపిణీ చేశారు. సిరికొండలో రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈశ్వరునికి జలాభిషేకం చేసిన అనంతరం అర్చకులు నారంభట్ల నరేశ్ ఆధ్వర్యంలో పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి, గాండ్ల స్వామి, దూలూరు శ్రీధర్, గాంధారి శ్రీనివాస్, నాంపల్లి లింబాద్రి, మల్యాల మారుతి, కాశోజి ప్రతాప్ తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, వర్షకొండ, ఎర్ధండి, ఇబ్రహీంపట్నంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. వర్షకొండలో జరిగిన వేంకటేశ్వరస్వామి జాతరలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోనకంటి చిన్న వెంకట్, నాయకులు బోరిగం రాజు,రాజరెడ్డి, శ్రావణ్ పాల్గొన్నారు.

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుబ్బరాజన్న ఆలయంతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించి ఉగాధి పచ్చడి స్వీకరించారు. అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. పలు ఆలయాల్లో భక్తులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు. మల్లాపూర్ హనుమాన్ ఆలయంలో జరిగిన ఉగాది వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జలపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మరిపల్లి మల్లయ్య, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: క్రోధి నామ సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఉండాలని కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విదాసాగర్‌రావు అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విశ్వబాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడిని ప్రజలకు అందజేశారు. పట్టణానికి చెందిన డాక్టర్ వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, సిబ్బందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పురోహితుడు రమాకాంత్ స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం పంచాగ శ్రవణం చేశారు. మార్కండేయ మందిరంలో పురోహితుడు సంతోష్ పంచాంగ శ్రవణం చేశారు. ఆయా కార్యక్రమంలో నాయకులు, సంఘాల అధ్యక్షులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: మండలంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, పూజలు పురోహితులు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కల్యాణం జరిపించారు. సాయంత్రం పల్లకి సేవను నిర్వహకులు నిర్వహించారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లోని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయాల్లో పురోహితులు పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మారు సాయిరెడ్డి వెల్లుల్ల గ్రామంలోని అక్కపెల్లి నర్సింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.

భీమారం: భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు ఆయా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని సేవించి వేడుకలు జరుపుకున్నారు.

కొడిమ్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు మంగళవారం తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు, పిల్లలు పూజలు చేశారు. కొడిమ్యాల, పూడూర్, చెప్యాల గ్రామాల్లోని బ్రహ్మంగారి, ఆంజనేయస్వామి, రామాలయం, శివాలయం, వేంకటేశ్వరస్వామి, సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. సాయంత్రం ఆలయాల్లో పండితులు ప్రజలకు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.

వెల్గటూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు దేవాలయాలను సందర్శించి అన్ని శుభాలు జరగాలని భగవంతున్ని వేడుకున్నారు. ఉగాది పచ్చడి తయారు చేసుకొని ఇంటిల్లిపాది సేవించారు. మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌లు ఆకాంక్షించారు.

రాయికల్: రాయికల్ పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆలూరు, చింతలూర్‌తోపాటు అన్ని గ్రామాల్లో ఆలయాల్లో, అల్లీపూర్ గ్రామ పంచాయతీలో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

- రాయికల్ మండలంలోని రాయికల్, కుమ్మరిపెల్లి, ఆలూరు, మైతాపూర్, రామాజీపేట గ్రామాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. మైతాపూర్‌లో ఉత్సవాల్లో పాల్గొన్న 120 మంది స్వయం సేవకులకు సనాతన ధర్మ సమితి యూత్ ఆధ్వర్యంలో భగవద్గీతలను పంపిణీ చేశారు. అనంతరం ఉగాది పచ్చడిని అందజేశారు. కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతి శంకర్, జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ, గొల్లపల్లి ఖండ కార్యవాహ్ శ్రీహరి, ఖండ సామాజిక సమరసత ప్రముఖ్ ఎద్దండి రాజు, రాయికల్ ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, విస్తారకులు వల్లపురెడ్డి అక్షయ్‌రెడ్డి, అమరగొండ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



కొడిమ్యాలలో పంచాంగ శ్రవణం



పెగడపల్లి శివాలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



మెట్‌పల్లిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



జగిత్యాలలో నిత్య జనగణమన ఆధ్వర్యంలో



టీడీపీ ఆధ్వర్యంలో..



రాయికల్ మండలం ఆలూరులో పంచాంగ శ్రవణం



మెట్‌పల్లిలో ఉగాది పచ్చడి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



అల్లీపూర్‌లో ఉగాది పచ్చడిని తీసుకువెళ్తున్న గ్రామస్తులు

రాజకీయాలకు అతీతంగా అండగా నిలవాలి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 9: రానున్న ఎంపీ ఎన్నికల్లో ప్రజలు, నాయకులు ఆలోచించి రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం , ఒడ్డెర కాలనీ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, వివిధ కుల సంఘాలకు చెందిన 200 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేతుల మీదుగా కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకుని మాట్లాడారు. అంతర్గాం, ఒడ్డెర కాలనీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేడు జగిత్యాలకు మాజీ సీఎం కేసీఆర్ రాక

జగిత్యాల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈనెల 10వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రానికి రానున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ తండ్రి, సీనియర్ అడ్వకేట్ మాకునూరి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణంలోని విరూపాక్షి గార్డెన్‌లో జరుగనున్న స్వర్గ పాత్ర కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాలకు వచ్చి హనుమంతరావుకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తోపాటు కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చనున్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

కథలాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని పెగ్గెర్లలో మంగళవారం ఉగాది పర్వదినాన లక్ష్మీనరసింహస్వామి జాతర ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకం, అలంకరణ, మండపారాధన, స్వామివారి హోమం, కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. జాతరకు చుట్టు పక్కన గ్రామాలైన ఊట్‌పల్లి, కథలాపూర్, మెట్‌పల్లి మండలంలోని కోనరావుపేట, కొండ్రికర్ల, జగ్గాసాగర్ నుంచి జనాలు అధికసంఖ్యలో తరలివచ్చారు. జాతరకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను స్థానికులు, కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించారు. అర్చకులు పంచాంగ శ్రవణం, రథోత్సవం నిర్వహించారు. భూషణరావుపేటలో లక్ష్మీనరసింహస్వామి జాతర నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో చెదలు సత్యనారాయణ, మార్గం శ్రీనివాస్, పాల్తెపు గంగారాం, బచ్చు కిషన్, కాయితి నాగరాజు, అజీం, వాకిటి రాజరెడ్డి తదితరులు ఉన్నారు.



పెగ్గెర్లలో కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ద్వాదశ దినకర్మ



కీ॥శే॥ జువ్వాడి మధుసూదన్‌రావు గారు
మరణం: 31-03-2024

బహుముఖ విజ్ఞానశాలి, స్వాతంత్ర్య సమరయోధులు, న్యాయవాది, మాజీ వైస్ ప్రెసిడెంట్ - ఫ్రీడమ్ ఫైటర్స్ ట్రస్ట్ కరీంనగర్, మంచికి మారుపేరుగా, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి మాకు ఆదర్శంగా నిలిచిన పూజ్యులైన మా నాన్న గారు
కీ॥శే॥ జువ్వాడి మధుసూధన్‌రావు గారు
తేది: 31-03-2024 ఆదివారం రోజున పరమపదించినారు.
తేది: 11-04-2024 గురువారం రోజున పెద్దకర్మ జరుపబడును. కావున తాముల్లరు విచ్చేసి మా తండ్రి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని ఆశిస్తున్నాము.

కార్యస్థలం : M-బ్యాంకెట్ హాల్, Opp: మోర్ సూపర్ మార్కెట్, జ్యోతినగర్, కరీంనగర్. సెల్: 9440706280, 99855 73818

భార్యమణి: జువ్వాడి రాధాదేవి
కూతుళ్ళు-అల్లుళ్ళు: జువ్వాడి శైలజ-గోవిందరావు, జువ్వాడి పద్మజ-సత్యనారాయణ
మనుమరాళ్లు : హిమాలయ, శ్రీముఖి, వింధ్య
అవ్యాజమైన ప్రేమతో... Sisters, Brothers, Sister-in-Laws, Brother-in-Laws & కుటుంబసభ్యులు Near & Dear
నోట్: దీనిని మా ప్రత్యక్ష ఆహ్వానముగా భావించి రాగలరని మనవి.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, KUMMARI SWAMY S/O K.GATTAIAH R/O. H.NO. 1-12/3, VENKATRAOPALLE, RAMADUGU, KARIMNAGAR, HAVE CHANGED MY NAME AS "ETIKALA SWAMY S/O ETIKALA GATTAIAH".
AJK-15164

CHANGE OF NAME
★ I, NALAVASA KARUNAKAR S/O. NALUMASU VEERAIAH R/O. FLAT NO-207, "B" BLOCK, CHANDRA TOWERS, THEEGALA GUTTAPALLI, KARIMNAGAR, HAVE CHANGED MY NAME AS "NALUMASU KARUNAKAR GUPTHA S/O NALUMASU VEERAIAH".
AJK-15164

CHANGE OF NAME
★ I, NALAVASA PADMA S/O. NALUMASU KARUNAKAR GUPTHA R/O. FLAT NO-207, "B" BLOCK, CHANDRA TOWERS, THEEGALA GUTTAPALLI, KARIMNAGAR, HAVE CHANGED MY NAME AS "NALUMASU PADMA W/O. NALUMASU KARUNAKAR GUPTHA".
AJK-15164

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం,జీతం18k. ఫోన్ : 9160900024 / 9640400073
AJH-14261

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.30,6.00,9.30	11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
11.00,2.30,6.00,9.15	11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00	9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00	9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35	9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00	9.40,1.00,2.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
	9.00,10.00,12.25,1.35,3.50	9.40,1.00,4.20,7.40,11.00
		సినీటౌన్ - మియాపూర్
		9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
11.15,2.30,6.30,9.30	11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
12.50,8.35	10.10,1.15,7.45,10.50	1.30,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
10.15,4.20,7.20,10.25	10.30,4.30,7.40	1.30,7.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
10.25,4.05,10.35	10.00,4.45,10.40	1.30,7.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్
10.00,4.20,7.55,11.00	1.55,7.55	10.10,7.50

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ
11.15,2.15,6.15,9.15	9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
2.15,9.15	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
11.00,3.50,8.40	11.15,7.15	11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి
10.30,4.25,7.20,10.20	11.20,8.00,10.50	4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్య - కవాడిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
11.30,7.50,10.50	1.35,7.55,10.50	11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - బాలానగర్
11.30,2.30,8.05,11.00	10.50,5.00,10.40	11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినిమాస్ - చందానగర్
2.35,11.00	2.10,8.20,11.20	11.00,7.50,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినీటౌన్ - మియాపూర్
11.25,8.00,11.00	2.10,8.20,11.10	2.35,11.00
గలేలియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.45,8.00,11.00	11.20,8.20,11.10	2.35,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
2.10,7.50,10.50	2.10,8.20,11.10	1.45,10.45
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మూవీటైమ్ - అమీర్‌పేట
11.05,7.50,10.50	11.20,7.45,10.35	7.15 pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
11.15,8.00,11.00	10.30,4.25,7.30,10.20	1.45,7.45
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీమార్ట్ - ఆర్.సి.పురం	ప్రైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
10.50,4.40,10.30	11.00,4.35,7.30,10.40	టివోలి - సికింద్రాబాద్
అట్రియమ్ - గచ్చిబౌలి	పివి ప్లానెట్ - కొంపల్లి	12.00,8.00
2.25,7.50,10.50	11.00,4.35,7.40,10.30	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఎస్‌2 సోమ - మల్లాపూర్	ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్	11.15,2.30,6.30,9.30
10.50,4.40,10.30	11.05,4.35,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా	1.45,7.30,10.30
11.15,7.35,10.30	4.25,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి
		1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్
		11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30	11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
11.00,1.30,4.00,6.30,9.00,11.30	10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
10.55,1.40,4.10,7.55,10.45	10.05,1.05,4.05,4.50,7.50,10.50	10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
10.00,1.00,4.25,7.25,10.25	10.15,1.15,4.15,4.50,7.50,10.50	10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.30,11.00,2.00,5.00,8.00,11.00	11.00,1.40,2.00,8.10,11.15	10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
10.05,1.05,4.45,7.30,11.10	11.00,1.40,1.55,4.50,7.40,11.15	1.45,4.45,7.30,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎం.ఎం - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాడ్బూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	పివి ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్‌2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

GLOBAL CINEMAS RELEASE

ఆలయాల్లో ఘనంగా ఉగాది వేడుకలు


వేములవాడలో పంచాంగ శ్రవణం చేస్తున్న చంద్రగిరి శరత్‌శర్మ


వేములవాడలో హంస వాహనంపై విహరిస్తున్న స్వామి వారు


కొండగట్టులో పంచాంగ శ్రవణం

వేములవాడ, ఏప్రిల్ 9: వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీ క్రోధి నామసంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు, వేదపండితులు ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామివారికి మహా న్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరీదేవీ అమ్మవారికి చతుష్షష్టి పూజలు, శ్రీలక్ష్మి గణపతిస్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీస్వామివారి కల్యాణ మంటపంలో పంచాంగ పూజ నిర్వహించి భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో భాగంగా శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకుడు చంద్రగిరి శతరశర్మ పఠించారు. అనంతరం పంచాంగం ప్రతులను పట్టణ పుర ప్రముఖులకు, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులను ఆలయ సూపరింటెండెంట్ బి తిరుపతిరావు సన్మానించారు.

శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినం నుంచి శ్రీరామనవమి వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా తొలి రోజు ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, వైష్ణవ అర్చకులు శ్రీసీతారామ చంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందు ఆలయ అర్చకులకు వరుణి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని, ఉత్సవాల చివరి రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని స్థానిక శాసనసభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు దర్శించుకున్నారు.

హంస వాహనంపై స్వామివారల విహారం

ఉగాది పర్వదినం సందర్భంగా వేములవాడ క్షేత్రంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామివారలు హంస వాహనంపై విహరించారు. శ్రీరాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రారంభమైన శ్రీరామ నవరాత్రి ఉత్సవాల తొలిరోజు కార్యక్రమాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీస్వామివారల ఉత్సవ విగ్రహాలను హంస వాహనంపై ఉంచి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ వీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు.

కొండగట్టులో పంచాంగ శ్రవణం

మల్యాల: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది సందర్భంగా బుధవారం శ్రీస్వామి వారికి చందనలంకారం, అభిషేకాలను ఆలయ అర్చకులు, వేదపండితులు నిర్వహించారు. ఆలయ అధికారులు దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక వేదికపై ఆలయ ప్రధానర్చకులు జితేంద్రప్రసాద్ పంచాంగ శ్రవణం చేయగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అనంతరం నివేదన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, రఘు, ఉపప్రధానర్చకులు చిరంజీవి, మారుతీ, ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాస్ శర్మ, రాజేశ్వర్‌రావు, సంపత్ ఆలయ అర్చకులు, ఆగమ పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మపురిలో...

ధర్మపురి: ఉగాది పర్వదినం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం ఆవరణలో గల శేషప్ప కళా వేదికపై మంగళవారం సాయంత్రం నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో మంగళ వాయిద్యాలు వెంట రాగా ఆలయం నుంచి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి (యోగ, ఉగ్ర)వారల ఉత్సవ మూర్తులను శేషప్ప కళా వేదికపై తీసుక వచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ నూతన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం పఠించారు. జ్యోతిష్య పండితులు బుగ్గారపు రాజేంద్రప్రసాద్ శర్మను ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ జక్కు రవీందర్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉగాది పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలోని శేషప్ప కళావేదికపై మంగళవారం రాత్రి ఐదుగురు పండిత, కళాకారులను ఆలయం పక్షాన ఘనంగా సత్కరించారు. కళాకారులు కొరిడె నరహరిశర్మ(పురాణం), కొరిడె శంకర్‌శర్మ (సంగీతం), గుండి రాంకుమార్ (సాహిత్యం), గోలి శ్రీలత (సాహిత్యం), బుగ్గారపు రాజేంద్రప్రసాద్‌శర్మ (పంచాగం)లను సత్కరించారు.


ధర్మపురిలో శేషప్ప కళావేదికపై స్వామి వారలకు పూజలు


ధర్మపురిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

దుర్శేడ్ రైస్‌మిల్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

● 405 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు


కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 9 : పేదలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారనే సమాచారంతో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం అర్ధరాత్రి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీసుల వివరాల ప్రకారం... కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్‌లో సోమవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచి, రూరల్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా 810 బస్తాలలో 405 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టుబడ్డాయి. ఈ బియ్యం కరీంనగర్ రూరల్ మండలం గోపాల్‌పూర్‌కు చెందిన రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్యవిగా వెల్లడైంది. సదరు రేషన్ డీలర్ గోదాం నుంచి వచ్చిన పీడీఎస్ బియ్యంను ఎక్కువ ధరకు విక్రంచేందుకు దుర్శేడ్ గ్రామంలోని వెంకటేశ్వర మినీ రైస్‌మిల్ యజమాని మొగసాల సంతోష్‌రెడ్డికి విక్రయించాడు. 810 బియ్యం బస్తాలను గోపాల్‌పూర్‌కు చెందిన టాటా ఇంట్రా ట్రాలీ ఆటో యజమాని, డ్రైవర్ అయిన ఊరడి మధు రైస్‌మిల్‌కు చేరవేశాడు. పీడీఎస్ బియ్యం అక్రమంగా రైస్‌మిల్‌కు విక్రయించిన గోపాల్‌పూర్ రేషన్ డీలర్ బెజ్జంకి అంజయ్య, రైస్ మిల్ యజమాని మొగసాల సంతోష్‌రెడ్డి, ఆటో యజమాని, డ్రైవర్ ఊరడి మధులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. 810 బియ్యం రేషన్ బస్తాలు, ట్రాలీ ఆటోను సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ధాన్యం సేకరించిన రైస్‌మిల్లర్లు కొందరు తిరిగి ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) ఇవ్వలేదని, ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్ కోసమే పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ చేసి ఇచ్చేందుకు ప్రయత్నంలో భాగంగా పీడీఎస్ రైస్‌ను అక్రమంగా రైస్‌మిల్‌కు తరలించారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే పోలీసులకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించారు.


రైస్‌మిల్‌లో పట్టుబడిన పీడీఎస్ బియ్యం

వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, ఏప్రిల్ 9: నేతన్న కోసం వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుడిని ఆసామిని చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం రూ.370 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని కొనసాగించడంతోపాటు, సంక్షోభాన్ని నివారించాలన్నారు. నేతన్నల పోరాట ఫలితంగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి రాష్ట్రప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. నేతన్నలకు అండగా నిలిచిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలన్నారు. నాలుగు నెలలుగా వివిధ రూపాల్లో ఆందోళనలు, భిక్షాటన వంటి కార్యక్రమాల ద్వారా నేతన్నల దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన 270 కోట్ల రూపాయలను విడుదల చేయాలన్నారు. విద్యుత్ బిల్లులపై సబ్సిడీ, పది శాతం యార్న్ సబ్సిడీ వెంటనే అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల కోడ్ ముగిసేలోపు అమలు చేయాలన్నారు. చేనేత మిత్ర కింద ప్రతిమగ్గంపై పనిచేసే కార్మికుడికి నెలకు రెండు వేల రూపాయలు నూలు రాయితీ రెండు నెలలు మాత్రమే ఇచ్చి నిలిపివేశారన్నారు. బీమా పథకంలో చేరాలంటే గరిష్ట వయో పరిమితి 75 ఏళ్లకు పెంచాలని, దీంతో కార్మికులు మృతి చెందితే ఆ కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ప్రతి సంవత్సరం 500 కోట్ల రూపాయల ఉత్పత్తులకు ఆర్డర్‌లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే బీజేపీ ఆధ్వర్యంలో దీక్షకు వెనుకాడమన్నారు.



పోతారంలో చోరీ

సారంగాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని పోతారంలో తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల మల్లేష్ అనే వ్యక్తి ఆర్‌ఎంపీగా పనిచేస్తూ అక్కడే కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. తన స్వంత గ్రామంలో శుభకార్యం ఉండటంతో కుటుంబ సభ్యులతో కలిసి తుంగూరు వెళ్లాడు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న 9 గ్రాముల బంగారం, రెండు రింగులు, రూ.6 వేల నగదు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం ఆర్‌ఎంపీ మల్లేష్ ఇంటికి వచ్చి చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో చేరుకుని తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థులపై దాడి

● ఐదుగురికి గాయాలు
● తల్లిదండ్రుల ఆందోళన

రాయికల్, ఏప్రిల్ 9: రాయికల్ మండలం అల్లీపూర్ (సింగరావుపేట) గ్రామంలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యార్థులు జూనియర్లపై దాడి చేశారు. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం ఈ దాడి జరుగగా ఉగాది సెలవు రోజు కావడంతో తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో ఈ వ్యవహారం బయటపడింది. తమ పిల్లలపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులం ఎదుట జగిత్యాల-రాయికల్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. మంగళవారం ఉగాది కావడంతో ఒక ఉపాధ్యాయురాలికి పాఠశాల బాధ్యతలు అప్పజెప్పి ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయులు సోమవారం సాయంత్రం వెళ్లిపోయారు. తొమ్మిది, ఏడో తరగతి విద్యార్థులకు లీడర్లుగా బాధ్యతలు అప్పజెప్పారు. వారు ఆరో తరగతి విద్యార్థులకు పనులు చెప్పడంతో వినకపోవడంతో వారిపై దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారు. ఈ విషయం ఎవరికైనా చెబితే మళ్లీ కొడతామని సీనియర్లు బెదిరించారు. మంగళవారం పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థుల గాయాలను చూసి ఏమైందని అడిగే సరికి ఏడుస్తూ అన్ని విషయాలు చెప్పారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు ఫిర్యాదు చేసేందుకు కార్యాలయానికి వెళ్లగా అక్కడ ప్రిన్సిపాల్ కనిపించలేదు. ఉపాధ్యాయుల తీరును నిరసిస్తూ బాధిత విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ వెంకటరమణ గురుకలానికి వచ్చారు. రాయికల్ ఎస్సై అజయ్ తన సిబ్బందితో చేరుకుని తల్లిదండ్రులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటరమణ తల్లిదండ్రులతో మాట్లాడుతూ బుధవారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని, దాడికి పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.


రాస్తారోకో చేస్తున్న తల్లిదండ్రులు

కొనసాగుతున్న రెండవ విడత జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, ఏప్రిల్9: రెండవ విడత జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినే షన్(జేఈఈ మెయిన్స్)మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించగా కరీంనగర్ జిల్లా వ్యాప్తం గా మండలంలోని ఐయాన్ డిజిటల్ పరీక్ష కేంద్రంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన మొదటి సెషన్‌లో 678 మంది విద్యార్థులకు మంది 598 మంది విద్యార్థులు హాజరు కాగా 80మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు జరిగిన రెండవ సెషన్‌లో 624 మంది విద్యార్థులకు 557 మంది హాజరుకాగా 67 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదని ఎన్‌టిఏ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ లలిత కుమారి తెలిపారు.


తిమ్మాపూర్ ఐయాన్ డిజిటల్ కేంద్రం వద్ద విద్యార్థులు

నేటి నుంచి ముంబై రైలు



కరీంనగర్ రూరల్, ఏప్రిల్9: మహారాష్ట్రలోని ముంబై, కరీంనగర్‌కు రైలును వారానికి ఒకరోజు నడిపించడానికి రైల్వే శాఖ నిర్ణయించిందని రైల్వేస్టేషన్ మేనేజర్ రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని సెంట్రల్ రైల్వే ముంబైలోని సిఎస్ఎంటి (ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్) నుంచి కరీంనగర్‌కు వీక్లీ ఎక్స్‌ప్రెస్ మంగళవారం ముంబైలో ప్రారంభమైంది. రైలు నెం.01067 ముంబై నుంచి కరీంనగర్‌కు, రైలు నెం.01068 కరీంనగర్ నుంచి ముంబైకు వెళ్తుందన్నారు. ముంబైలోని సిఎస్ఎంటి నుంచి ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలు దేరి బుధవారం ఉదయం 8.30 నిమిషాలకు కరీంనగర్ చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ప్రతి బుధవారం రాత్రి 7.05 గంటలకు బయలు దేరి గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు ముంబై చేరుకుంటుంది. కరీంనగర్ నుంచి ముంబైకి రైలును నడిపించడం పట్ల కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ హర్షం ప్రకటించారు.

గల్లంతైన విదార్థి మృతదేహం లభ్యం

హుజూరాబాద్‌రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని కందుగుల గ్రామంలో సోమవారం మధ్యాహ్నం వ్యవసాయ బావిలో ఈతకు దిగి గల్లంతైన విద్యార్థి మృతదేహం మంగళవారం లభ్యమైంది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాదం రవికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యవసాయం పనిచేస్తూ ఇద్దరు కుమారులను పోషిస్తున్నాడు. చిన్న కుమారుడు మాదం విజయ్‌కుమార్(21) హైద్రాబాద్‌లో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఉగాది పండుగ కావడంతో సెలవు రోజు ఇంటికి వచ్చాడు. గ్రామంలోని తోటి స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలోకి ఈత కొట్టేందుకు దిగాడు. ఈ క్రమంలోనే నీటిలో విజయ్‌కుమార్ మునిగిపోవడంతో వెంటనే స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. మోటార్ ద్వారా నీటిని తోడేసి గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటికి తీయడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడు విజయ్‌కుమార్ అప్పుడప్పుడు స్పృహ కోల్పోయేవాడని, ఈ క్రమంలోనే ఈత కొడుతున్న సమయంలో స్పృహకోల్పోవడం మూలంగా మృతి చెంది ఉంటాడని తండ్రి పేర్కొంటున్నారు. మృతుడి తండ్రి మాదం రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.


విజయ్‌కుమార్(ఫైల్)

వృద్ధుడి ఆత్మహత్య

ఇల్లందకుంట, ఏప్రిల్ 9: మండలంలోని లక్ష్మాజిపల్లె గ్రామానికి చెందిన కొడూరి సమ్మయ్య (65) అనే వృద్ధుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడి భార్య ఇటీవల మృతి చెందింది. కాగా భార్య మృతి చెందడంతో బెంగతో తాగుడుకు బానిసై మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉండగా, వారు మందమర్రిలో ఉంటున్నారు. మృతుడి కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హైదరాబాద్‌లో వివాహిత ఆత్మహత్య

- మల్యాలలో విషాదం

చందుర్తి, ఏప్రిల్ 9: హైదరాబాదులో ఓ వివాహిత ఉరివేసుకొని సోమవారం ఆత్మహత్యకు పాల్పడగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పండగ పూట విషాదం నింపింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చింతం రాజేశం-భూమక్క దంపతుల కుమార్తె చింతం మాధురి (21) వివాహం తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకి చెందిన వేణుతో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు. మృతురాలికి సంవత్సరం పాప ఉంది. ఆత్మహత్య కారణాలు తెలియరాలేదు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

పెద్దపల్లి రూరల్ , ఏప్రిల్ 9: మండలంలోని భోజన్నపేట గ్రామానికి చెందిన కల్వల ప్రమోద్‌కుమార్ (23) చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రమోద్ కుమార్ ఏప్రిల్ 6న రాత్రి సమయంలో ఇంటికి రాగా అతని తండ్రి తిరుపతి ఎందుకు ఆలస్యంగా వచ్చావని మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన ప్రమోద్‌కుమార్ ఏప్రిల్ 7న ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్, అక్కడి నుంచి హైదరాబాద్ తరలించగా మంగళవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తండ్రి కల్వల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

పాస్‌పోర్టు లేక.. ఇంటికి రాలేక..

● గల్ఫ్‌లో బల్వంతాపూర్ వాసి ఇబ్బందులు

మల్యాల, ఏప్రిల్ 9: ఉపాధి కోసం దుబాయి వెళితే ఏజంట్ మోసంతో ఓ యువకుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో యువకుడు పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలోని వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల మండలం బల్వంతాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్ అనే యువకుడిని గత ఏడాది క్రితం సాగర్ అనే ఏజంట్ దుబాయి పంపించాడు. అక్కడకు వెళ్లాక శ్రీనివాస్‌గౌడ్ పాస్‌పోర్టు ఇతర పత్రాలను పాకిస్తాన్‌కు చెందిన కొందరికి అప్పగించారని వాపోయాడు. అంతే కాకుండా నిత్యం తనను వాహనాల్లో తిప్పుతూ తనకు తెలియని పత్రాలపై సంతకాలు చేయిస్తున్నారని తనకు అక్కడి భాష రాక.. కనీసం సెల్‌ఫోన్ సౌకర్యం లేక ఇతరులకు చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్నానని పేర్కొన్నాడు. తనను ఇంటికి పంపించాలని కోరితే కేసులు పెడుతామని బెదిరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ఇండియాకు రప్పించే ప్రయత్నాలు చేయాలని వీడియోలో వేడుకున్నాడు. ఇటీవల కొందరు వ్యక్తులు పలువురిని గల్ఫ్ తీసుకెళ్లి క్రెడిట్‌కార్డుతో, పాసుపోర్టు, బ్యాంకు ఖాతాలతో రుణాలు ఇప్పించడం జరుగుతుండగా శ్రీనివాస్‌గౌడ్ పాసుపోర్టుతో ఇతర వ్యక్తులు రుణాలు తీసుకోవడంతోనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. పాసుపోర్టు కోసం ఇబ్బందులు పడుతూ దుబాయిలోని తెలుగువారిని, పలువురు సామాజిక కార్యకర్తలను తనను స్వదేశానికి పంపించడానికి కృషి చేయాలని శ్రీనివాస్ వేడుకుంటున్నాడు. కాగా అతన్ని స్వదేశానికి తెప్పించే ప్రయత్నాలను ఇక్కడ యువకుడి కుటుంబసభ్యులు మొదలుపెట్టారు.


శ్రీనివాస్‌గౌడ్

ఘనంగా కాత్యాయనీ కల్యాణ వ్రతం

మెట్‌పల్లి, ఏప్రిల్, 9: పట్టణంలోని బంగారు పెద్దమ్మ ఆలయంలో కాత్యాయనీ కల్యాణ వ్రతాన్ని నిర్వాహకులు ఘనంగా జరిపించారు. మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో బంగారు తల్లి అమ్మవారికి, శ్రీవల్లిదేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, లక్ష్మీదేవి పూజలు తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితుడు మదన్‌శర్మ జరిపారు. అనంతరం ఉత్సవ మూర్తులతో భక్తులు పెద్దమ్మ ఆలయం చుట్టు ప్రదక్షనలు చేసి ఆయలంలో ఏర్పాటు చేయగా ఐశ్వర్య సిద్ధి, సకల కార్యసిద్ధి కోసం అపారమైన ధనలక్ష్మీ అమ్మవారికి పుష్పార్చనలతో అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలతో పాటు కుంకుమ పూజలు జరిపించారు. భక్తులచే కుజ దోష నివారణ కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులు ఆలయం సమీపంలోని గోశాలలో గోమాలతలకు మహిళలు, భక్తులు ఆహారం అందించి మొక్కులు చెల్లించుకున్నారు.


పెద్దమ్మ ఆలయంలో భక్తులు

సాగునీటిని విడుదల చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9: యాసంగి పంటలు ఎండిపోకుండా సాగునీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ అధికారులకు విన్నవించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఆయన మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పండిస్తున్న పంటలు ఎండిపోకుండా ఉండేందుకు మరో రెండు తడులు నీరు అందించాలని రైతులు కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే ఎస్సారెస్పీ ఎస్ఈతో కృష్ణారావు మాట్లాడి రెండు తడులు నీరందించాలని కోరగా అధికారులు సానకులంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాస శ్రావణ్, దేశెట్టి రాజరెడ్డి, కాస సంజీవ్, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

ఎంపీ సంజయ్ పోరాటంతోనే దిగొచ్చిన ప్రభుత్వం

మల్యాల, ఏప్రిల్ 9: నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎంపీ బండి సంజయ్ తలపెట్టిన భరోసా దీక్షతో ప్రభుత్వం దిగివచ్చి నేత కార్మికుల డిమాండ్లకు అంగీకరించిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండల శాఖ అధ్యక్షుడు నెరెళ్ల శ్రావణ్ తెలిపారు. మల్యాలలో వారు విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ నేతన్నల బతుకమ్మ చీరల బకాయిల చెల్లింపు, వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి కొత్త ఆర్డర్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సంజయ్ దీక్షను వాయిదా వేయడం జరిగిందన్నారు. అలాగే గత ఎన్నికల సందర్భంగా నేతన్నలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గాజుల మల్లేశం, కట్కం లత, బండారి రాజు, సంకుర్తి వేణు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండగట్టుకు మంత్రి పొన్నం ప్రభాకర్

మల్యాల, ఏప్రిల్ 9: రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ గురువారం కొండగట్టులో పర్యటించనున్నారు. ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణలతో కలిసి కొండగట్టుకు రానున్న మంత్రి ఆంజనుయస్వామిని దర్శించుకోనున్నారు. అనంతరం మండలంలోని లంబాడిపల్లికి వెళ్లి వైస్ విలేజీషో ఫేం గంగవ్వను కలువనున్నారు.

నేడు జగిత్యాలకు బీజేపీ నేత మురళీధర్‌రావు

జగిత్యాల, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి పొల్సాని మురళీధర్‌రావు ఈనెల 10వ తేదీన జగిత్యాలకు రానున్నారు. పట్టణంలోని వీకేబీ ఫంక్షన్ హాలులో జరగనున్న ముదుగంటి జిత్తన్న, అమరవీరుల సంస్మరణ సభ కార్యక్రమానికి హాజరుకావడానికి బీజేపీ సీనియర్ నాయకులు పొల్సాని మురళీధర్‌రావు, ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సంఘ్ చాలక్ డాక్టర్ బీమనాతిని శంకర్ రానున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. జగిత్యాలలో సాయంత్రం ఐదు గంటలకు జరగనున్న అమర వీరుల సంస్మరణ సభకు వారు హాజరై నివాళులు అర్పిస్తారని తెలిపారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు చేస్తున్నారు.

సహకార బ్యాంక్ మంజూరు చేయాలి

భీమారం, ఏప్రిల్ 9: మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్‌ను మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంగళవారం రైతులు వినతి పత్రం సమర్పించారు. సహకార బ్యాంక్ ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గంగాధర్, నర్సింగా రావు, మేడిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

మల్యాల, ఏప్రిల్ 9: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్యన్నధానానికి గాను హైదరాబాద్‌కు చెందిన భక్తుడు బుధవారం లక్ష రూపాయల విరాళం అందజేశారు. కాచెట్టి మనోహర్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కొండగట్టుకు వచ్చి దేవస్థానం ఏఈవో వై అంజయ్య, అన్నదానం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డికి విరాళం సొమ్ములను అందించారు. నిత్యన్నదానం పథకానికి దాతలు విరివిగా విరాళాలు అందించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు



కొడిమ్యాలలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 9: నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్‌యూఐ) ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు చెట్టె భార్గవ్‌తో కలిసి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేక్ కట్ చేసి ఎన్ఎస్‌యూఐ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎన్ఎస్‌యూఐ నాయకులు అంకిత భావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు రఘువీర్ గౌడ్, గంగం మహేష్, కిషోర్, రాగుల ప్రదీప్ తదితరులు ఉన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలను జిల్లా అధ్యక్షుడు సాదుల్ల వినయ్ ఆద్వర్యంలో నిర్వహించగా నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెజిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, ఎన్ఎస్ఐ నాయకులు అంజయ్య, విక్రంగౌడ్‌నిఖిల్, సన్నీ, విజయ్, వంశీ, ప్రణయ్, సుజిత్, రాకేష్, చందు, హరీష్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

బీసీలు సమష్టిగా ఉంటేనే హక్కులను సాధించుకోవచ్చు



నియామక పత్రాలను అందజేస్తున్న నల్ల వెంకటేశ్వర్

మెట్‌పల్లి, ఏప్రిల్ 9: బీసీలు సమష్టిగా ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చని, సమస్యలను పరిష్కరించుకోవచ్చని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు బొమ్మిన శంకర్, పట్టణాధ్యక్షుడు మాచర్ల సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వారికి నియామకపత్రాలను అందజేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా కలికోట శ్రీకాంత్, మహిళ అధ్యక్షురాలిగా నేమూరి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రజిని, యువజన అధ్యక్షుడుగా భీమనాథి విజయ్, యువజన పట్టణా ధ్యక్షుడిగా గుండవేని శేఖర్, ఉపాధ్యక్షుడుగా బండారి రమేష్, ప్రధాన కార్యద ర్శిగా మారంపెల్లి సదానందం, పులిమామిడి తిరుమల్, సంయుక్త కార్యదర్శిగా శంబోజి వివేక్‌కు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం ప్రతీఒక్కరు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దిగుబడిపై మామిడి రైతు దిగాలు

- కాత లేని మామిడి - ఈ సారి ఉత్పత్తి 30 శాతమే
- అదనులో పూత రాని వైనం
- భారీగా తగ్గనున్న దిగుబడి
- తోటలపై ప్రతికూల వాతావరణం
- తేనే మంచు పురుగు సోకడంతో ఆందోళన
- వరసగా నష్టాలతో అన్నదాత విలవిల
- జిల్లాలో సుమారు 36 వేల ఎకరాల్లో మామిడి సాగు



జిల్లాలో సాగవుతున్న మామిడి



పూతలేని మామిడి చెట్టు

జగిత్యాల, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): మామిడి తోటలపై వాతావరణం ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ఆలస్యంగా పూసిన పూతతో ఈసారి పంట దిగుబడి 30 శాతమే ఉంటుందని రైతులు, సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది అధిక వానలతో నష్టం మిగల్చగా, ఈసారి చలి తీవ్రతతో కాత లేకుండా పోయింది. దీంతో వరుసగా రెండోఏడాది మామిడి రైతులకు నష్టాలే మిగిల్చాయి. ప్రస్తుత యేడాది ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించిన రైతులకు కొంత మేర పూత నిలబడి కాత కాసింది. అయితే ఎండల తీవ్రతతో కాత రాలిపోతోంది. అధిక ఉష్ణోగ్రత నుంచి మామడిని రక్షించేందుకునేందుకు నీటి తడులు అందించాల్సి ఉండగా బోరు బావుల్లో నీటి ఊటలు అడుగంటి పోయాయి.

● **రాష్ట్రంలో మామిడి సాగులో ద్వితీయ స్థానం..**

రాష్ట్రంలో మామిడి సాగవుతున్న జిల్లాలో జగిత్యాల ద్వితీయ స్థానంలో ఉంటుంది. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్‌లో 2,91,388 ఎకరాలల్లో రైతులు మామిడి సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 46 వేల ఎకరాలకు పైగా మామిడి సాగును చేసి నల్గొండ జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 36,315 ఎకరాలల్లో సాగు చేస్తూ జగిత్యాల జిల్లా రెండోస్థానంలో ఉంది. తర్వాతి స్థానాల్లో నాగర్‌కర్నూల్, ఖమ్మం తదితర జిల్లాలున్నాయి. ఈసారి ఏకరాకు మూడు నుంచి 3.5 టన్నుల వరకు దిగుబడి రావచ్చని అంచనా ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట దిగుబడి విపరీతంగా పడిపోతూ వస్తుండటం, మార్కెటింగ్ సమస్యల వంటి కారణాలతో మామిడి తోటల వల్ల లాభం లేదని రైతాంగం భావిస్తోంది. ఇప్పటికే చాలా మంది రైతులు మామిడి తోటలను తొలగించి, అదే స్థలంలో మొక్కజొన్న, నువ్వులు వంటి ఇతర పంటలను సాగు చేస్తున్నారు.

● **వాతావరణంలో మార్పులతోనే...**

వాతావరణంలోని మార్పులు సాధారణ వ్యవసాయ, కూరగాయల పంటలపై ఎక్కువగా ప్రభావం చూపుతాయి. ఈ పరిస్థితి ఇప్పుడు పండ్ల తోటలకు వస్తున్నది. అన్ని పరిస్థితులను తట్టుకునే పంటగా గుర్తింపు ఉన్న మామిడి తోటలను ఈసారి ప్రకృతి ఆగం చేసింది. మూడు నెలలు ఆలస్యంగా వచ్చిన పూత నిలువలేదు. ఇప్పుడు ఎక్కడా కాత లేదు. మామిడి దిగుబడి సాధారణంతో పోల్చితే 30 శాతమే ఉంటుందని అన్నదాతల అంచనాలు చెబుతున్నాయి. గతేడాది మామిడి పండ్లు తెంపే సమయంలో అధిక వానలు వచ్చి నష్టం చేశాయి. ఈసారి చలితీవ్రతతో కాత లేక పంట లేకుండా పోయింది. ఇలా మామిడి రైతు వరుసగా రెండోసారి నష్టాలే వస్తున్నాయి. మామిడిపూ త సీజన్ నవంబరులో మొదలై డిసెంబరులో పూర్తవుతుంది. మామిడి ఈసారి వాతావరణ ప్రభావం ఎక్కువగా ఉన్నది. డిసెంబరు నెల మామిడి పూతకు మంచి సీజన్. రాత్రి పగలు ఉష్ణోగ్రతల్లో ఎక్కువగా తేడా ఉన్నప్పుడు మామిడి చెట్లలో అంతర్గతంగా ఒకరకమైన ఒత్తిడి కలిగి పూత ప్రక్రియ వేగంగా జరుగుతుంది. ఈసారి పగటి ఉష్ణోగ్రతలు తక్కువగానే ఉండడంతో మామిడి పూత రాలేదు. జనవరి ఆఖరు వరకు మామిడి పూతను అనువైన పరిస్థితి ఉంటుంది. ఈ ఏడాది ఇలాంటి పరిస్థితి లేదు. పగలు, రాత్రి చలి వాతావరణమే ఉన్నది. దీంతో అదనులో పూత రాలేదు. ఎండలు మొదలైన ఫిబ్రవరి ఆఖరులో బాగా పూత వచ్చింది. దీంట్లోను ఎక్కువగా మగపూత వచ్చింది. పూత కాయలు కాకుండానే రాలిపోయింది. కొన్ని తోటల్లో మార్చిలోనూ పూత వచ్చింది. ఎండాకాలం లోపు ఇవి పండ్లు అయ్యే పరిస్థితి ఉండదు. దీంతో ఈ కాత సైతం వృథాగానే మిగిలిపోనున్నది.

● **దిగుబడిపై ప్రభావం..**

అధికారిక లెక్కల ప్రకారం ఎకరం మామిడి తోటలో 20 క్వింటాళ్ల దిగుబడి రావాలి. అప్పుడు సదరు రైతుకు ఎకరం మామిడి తోటపై రూ. 30 నుంచి రూ. 40 వేల ఆదాయం వస్తుంది. ఎండల తీవ్రత, తెగుళ్ల కారణంగా పెద్ద మొత్తంలో పూత, కాత రాలిపోగా ముప్పది శాతం మేర దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎకరాకు 20 క్వింటాళ్ల మామిడి దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చే పరిస్థితి నెలకొంది.

● **జాతీయ స్థాయిలో డిమాండ్..**

జగిత్యాల మామిడి పండ్లకు దేశంలోని పలు ప్రాంతాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్నది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, కువైట్, ఇరాన్, మస్కట్, నైజీరియా, మలేషియా, సింగపూర్, దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. జగిత్యాల పండే మామిడి పండ్లకు ఢిల్లీ, ముంబై మార్కెట్లలోనూ మంచి గిరాకీ ఉంటున్నది. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారులు మన రాష్ట్రంలోని ప్రధానంగా జగిత్యాల ప్రాంతంలోని మామిడి తోటలను గుత్తగా ఢిల్లీ, ముంబై, నాగ్‌పూర్, కొలకత్తా, చెన్నై, బెంగుళూరు మార్కెట్లకు మామిడి పండ్లను ఎగుమతి చేస్తారు. ఎగుమతి, రవాణాకు నాణ్యతకు అనుకూలమైన బంగినిపల్లి రకం మామిడి పండ్ల ఉత్పత్తి జగిత్యాలలోనే ఎక్కువగా ఉన్నాయి.

● **ఏటా రూ. 500 కోట్ల వ్యాపారం...**

జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లిలో మామిడి వ్యాపారం ఎక్కువగా జరుగుతోంది. దీనికి తోడు రాయికల్, ధర్మపురి ఇతర ప్రాంతాల్లోనూ మామిడి వ్యాపారులున్నారు. కేవలం జగిత్యాలలో సుమారు 150 మంది వరకు మామిడి వ్యాపారులున్నారు. జిల్లాలో ఏటా పలు టన్నుల మామిడి పండ్లు ఉత్పత్తి అవుతున్నాయి. మామిడి పండ్లతో ఏటా రూ. 500 కోట్ల వ్యాపారం జరుగుగున్నది. డిమాండ్ ఎక్కువగా ఉండే జగిత్యాల జిల్లాలో మామిడి ఉత్పత్తి బాగా తగ్గుతున్నది. ప్రస్తుత సీజన్‌లో అదనులో పూత వచ్చిన తోటలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇలాంటి తోటల్లోనే ఇప్పుడు కాయలు ఉన్నాయి. తక్కువ విస్తీర్ణంలోని తోటలోనే ఇప్పుడు కాయలు ఉన్నాయి. తక్కువ విస్తీర్ణంలోని తోటలే ఇలా ఉండడంతో ఈసారి మామిడి ఉత్పత్తి బాగా తగ్గుతున్నది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో మామిడి తోటలు ఎక్కువగా ఉంటాయి. దేశంలోని మొత్తం ఉత్పత్తిలో ఈముడు రాష్ట్రాల్లోనే అధికంగా ఉంటుంది. ప్రతికూల వాతావరణంతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో మామిడి తోటలు పూర్తిగా కాత లేకుండా పోయాయి. తెలంగాణలోనూ కొద్ది శాతమే కాత ఉన్నది. తేనే మంచు, పురుగు తీవ్రత ఎక్కువైంది. దీంతో మేలు రకం మామిడి పండ్ల ఉత్పత్తి తగ్గి పోతున్నది.

● **ఎండల తీవ్రతతో ఇక్కట్లు**

- క్యాతం దశరథ్ రెడ్డి, మామిడి రైతు, మేడిపల్లి



మామిడిపూత సాధారణంగా డిసెంబరు నెలాఖరులో రావాల్సి ఉంటుంది. జనవరి, ఫిబ్రవరి లో వచ్చింది. దీంతో తేనె మంచు తెగులు సోకి పూత రాలిపోయింది. మందులు పిచికారీ చేసినా తోటలకు కొంత మేర కాత వచ్చింది. ప్రస్తుతం ఎండల తీవ్రతతో రాలిపోయింది. దీంతో మామిడి దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశాలున్నాయి.

● **ఈ ఏడాది నష్టమే...**

- అబ్దుల్ ఖదీర్, మామిడిరైతు, పోరుమల్ల, మేడిపల్లి మండలం



గత యేడాది ప్రతికూల వాతావరణం వల్ల మామిడికి నష్టం వాటిల్లింది. ఈ యేడాది సైతం కాత నిలబడలేదు. ఎండకు రాలిపోతోంది. పలువురు వ్యాపారులు గంపగుత్తా కింద అగ్గువసగ్గువకు తోటలు అడుగుతున్నారు. ఆ డబ్బులు పిచికారీ చేసిన మందులకు సైతం సరిపోవు. చెట్లకు నీటి తడులు పెడుతామంటే బోర్లలో నీరు తగ్గిపోయింది.

క్రీడాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు

- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఏప్రిల్ 9: క్రీడాకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక హనుమాన్‌వీధికి చెందిన విరంచి స్వప్నిక హాంకాంగ్‌లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతుండగా సంగనభట్ల దినేష్, ఇందారపు కిరణ్ వారి మిత్ర బృందం ఆద్వర్యంలో పట్టణంలోని శ్రీవాణి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెండు లక్షల రూపాయల ఆర్థికసాయం మంగళవారం ప్రభుత్వ విప్ చేతుల మీదుగా అందించారు. విప్ సైతం 50 వేల రూపాయలు కలిపి మొత్తం రూ 2.50 లక్షలు ఆర్థికసాయం విరంచి స్వప్నికకు అందించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో 45 మెడల్స్ సాధించి, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు హాంకాంగ్ వెళుతున్న విరంచి స్వప్నిక విజయం సాధించాలని ఆకాంక్షించారు. విరంచి స్వప్నిక ఆర్థిక పరిస్థితి గురించి అర్థం చేసుకుని సంగనభట్ల దినేష్, ఇందారపు కిరణ్ ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి కూడా విరంచి స్వప్నికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ సంగనభట్ల సంతోషి, ఆలయ ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు జక్కు రవీందర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, మండల అధ్యక్షుడు రాందేని మొగిలి, పట్టణ అధ్యక్షుడు అప్పం తిరుపతి, ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు అప్పం శ్రవణ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

● **చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం..**

ధర్మపురి పట్టణంలో ప్రజల తాగునీటి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట తోట సుశీలమ్మ జ్ఞాపకార్థం ఆంగ్లోవేదిక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ తోట శంకర్ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలి వేంద్రాన్ని కౌన్సిలర్ సంగనభట్ల సంతోషితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఓకే అమ్జద్, స్తంభంకాడి అశోక్, చల్ల శ్రీనివాస్, గజభీంకార్ గోవర్ధన్, రామడుగు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

● **నరసింహుని సన్నిధిలో అడ్లూరి పూజలు..**

ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయం పక్షాన ఆయనకు స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందించి శేష వస్త్రం కప్పి సన్మానించారు.

నిరుపేద కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం చేయూత

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన సంగం అరుణ అనే నిరుపేద కుటుంబంకు మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు చేయూతను అందించారు. సంగం అరుణ గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాదితో బాదపడుతూ చికిత్సకు డబ్బులు లేవన్న విషయంను గ్రామస్థులతో తెలుసుకొని వారి కుటుంబంకు ఆర్థిక సహాయంను అందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో రూ. 17,011 నగదును సమకూర్చి అరుణ కుమారుడు పూర్ణచందర్‌కు అందించారు. కాగా అరుణ గ్రామంలో హోటల్ నిర్వహిస్తూ కుటుంబంను వెల్లదీసేదని వారు తెలిపారు. అరుణ కుటుంబంకు నగదు చేయూతను అందించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూసం సతీష్, జిల్లా ప్రదాన కార్యదర్శి కటకం రాజేష్ కుమార్, మండల కార్యదర్శి గోలి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సంపత్, సభ్యులు గోలి బదర్స్, బుడిగె శ్రీకాంత్, పోచమ్మల గంగాధర్, బాశెట్టి నరేష్, ఎలగందుల భద్రయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 9: మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ రహీం (45) అనే వ్యక్తి సోమవారం అర్థరాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహీం శివారు కాలనీలో ఉన్న పరిచయస్తుల వద్దకు సోమవారం వెళ్లాడు. పరిచయస్తులు రాత్రివేళలో ఇంటి బయటకు బాత్‌రూంనకు వెళ్లడానికి రావడంతో ద్విచక్ర వాహనం పక్కన రహీం పడి ఉన్న విషయం గమనించి గ్రామస్థులకు విషయాన్ని తెలిపారు. పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కాగా రహీం మృతిపై అనుమానం ఉందని తల్లి రాజబీ ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టారు. కాగా రహీం గ్రామంలోని గ్రామపంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసి మానేశాడు. ఇటీవల హార్వెస్టర్‌పై పనికి వెళ్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. కాగా వడదెబ్బనా, గుండెపోటుతో మృతి చెందడా, లేదా ఎవరైన దాడి చేస్తే మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి, ఏప్రిల్ 9: మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఐదుసార్లు ఎన్నికైన పుప్పాల లింబాద్రిని మున్నూరుకాపు సంఘం నాయకులు సన్మానించారు. మంగళవారం పట్టణంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆయనను శాలువలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూకరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘంలోని సభ్యులకు ఎవరికైన న్యాయ సలహాలు ఉచితంగా ఇస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోడ్ల శ్రీనివాస్, సంగు గంగాధర్, అనిల్, హనుమాండ్లు బోడ్ల రమేష్, మార్గం గంగాధర్, ఆకుల ప్రవీణ్, సుదన్ నర్సయ్య, ఆనంద్, శ్రీనివాస్, రూపేష్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్‌కు..

మల్లాపూర్, ఏప్రిల్ 9: రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డిని నాయకులు మంగళవారం సన్మానించారు. మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి సత్యంరెడ్డి నియామకంపై హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం టీపీసీసీ ఫిషర్మెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ ఆధ్వర్యంలో సన్మానించారు. మండలంలోని పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రైతు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

కథలాపూర్, ఏప్రిల్ 9: మండలంలోని తుర్తిలో మంగళవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజల అనం తరం అర్చకులు విగ్రహాలను ప్రతిష్ఠించారు. అభిషేకాలు, హోమం వంటి క్రతువులు నిర్వహించారు. కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది కవి సమ్మేళనం

కోరుట్ల, ఏప్రిల్ 9: పట్టణంలోని సి ప్రభాకర్ భవనంలో మంగళవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా రచయితలు కవులు పాల్గొని నూతన సంవత్సరం గురించి రాసిన గేయాలను ప్రజలకు పరిచయం చేస్తూ వేడుకలను నిర్వహించారు. కవులు నేరుళ్ల రామకృష్ణ శాస్త్రి, కటకం కవిత, కటకోజ్వల మనోహర చారిలు ఉగాది పర్వదినం గురించి గేయ రూపకంలో వినిపించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు చెన్న విశ్వనాథం, చింతకింది శంకర్, చంద్రశేకర్, శ్యాంసుందర్, గోలి దీలీప్, సుతారి గంగామణి, గుండేటి రమణ, రుద్ర నాగరాజు, రుద్ర మాణిక్యం, నరేందర్, రావికంటి పవన్‌కుమార్, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టో

- సమాజాన్ని కుల, మతాల పేరిట చీల్చడమే బీజేపీ మేనిఫెస్టో - ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 9: ఇటీవల విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో హిందూ వ్యతిరేకం అని బీజేపీ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోను రూపొందించిందని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. విమర్శలు చేసే ముందు కిషన్ రెడ్డి నిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కనీస మద్దతు ధరకు చట్ట బద్దత, ఉపాధి హామి కూలీలకు పని కల్పించే విధంగా చర్యలు చేపట్టడం, రిజర్వేషన్‌లో మార్పుల కోసం కులగణన చేపట్టడం హిందూ వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు కేవలం సమాజాన్ని కుల, మతాల పేరుతో చీల్చే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో పాకిస్తాన్ మెడలు వంచడం దేశభక్తి కాదా అని నిలదీశారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగాలు అర్పించిన గొప్ప నాయకులు ఇందిరా, రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ లాగా దేశంలో బీజేపీ చతికిలపడుతుందని ఇక ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమైందన్నారు. మోదీకి అదాని, అంబానీలు అండగా ఉంటే రాహుల్ గాంధీకి దేశ ప్రజలు అండగా నిలువబోతున్నారన్నారు. మోదీ పాలనలో ఉపాధి హామి పథకాన్ని పూర్తిగా నీర్వీర్యం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. మద్దతు ధరల కల్పనలో బీజేపీకి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి అమ్మకానికి పెడుతున్నారని, రాబోయే రోజుల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. బీఆర్ అంబేడ్కర్ అందించిన భగవద్గీతలాంటి రాజ్యాంగాన్ని మార్చుతామని అంటున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. 1985 నాటి నుంచి రాజకీయాల్లో ఉంటున్నానని గెలిచినా, ఓడినా కాంగ్రెస్ పార్టీ తనను గౌరవించిందని వివరించారు. ఎంపీగా ఆశీర్వదించి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షకుడిగా పనిచేస్తానని, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. సమావేశంలో టీసీపీపీ సభ్యుడు గిరి నాగభూషణం, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్, ఫ్లోర్ లీడర్ దుర్గయ్య ఉన్నారు.